www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 14 డిసెంబర్ 2023



స్పీడ్ స్కేటింగ్ లో కమలేష్ కు స్వర్ణం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : తిరుపతి శ్రీనివాస క్రీడా సముదాయంలో జరిగిన రాష్ట్రస్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీల్లో పట్టణంలోని డాక్టర్ కిషోర్స్ రత్నం స్కూల్‌కు చెందిన ఐదో తరగతి విద్యార్థి కమలేష్ యాదవ్ బంగారు పతకాన్ని సాధించాడు. అండర్-14 విభాగంలో 1000, 400, 200, 100 మీటర్ల స్పీడ్ స్కేటింగ్ పోటీల్లో తలపడ్డ కమలేష్ యాదవ్ బంగారు పతకంతో మెరిశాడు. దీంతో కమలేష్ వచ్చే ఏడాది జనవరి 27, 28న కోయంబత్తూర్‌లో జరగనున్న స్పీడ్ స్కేటింగ్ నేషనల్ ఛాంపియన్ షిప్పోటీలకు అర్హత సాధించాడు. కమలేష్ యాదవ్‌కి రత్నం పాఠశాల డైరెక్టర్ డాక్టర్ శ్రీకష్ణ కిషోర్, వాసంతి కిషోర్, ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ గమేనేజర్ దైవజ్ఞాచారి, పీఈటీ రవికుమార్ అభినందనలు తెలిపారు.

హామీలు నెరవేరే దాకా

సమ్మె సా..గుతుంది





- రెండో రోజుకు అంగన్వాడీల సమ్మె
- మద్దతు తెలిపిన టిడిపి, జనసేన

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు రెండోరోజు సమ్మెను కొనసాగించారు. ఈకార్యక్రమానికి సిఐటియు తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి కే.వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. అంగన్వాడి దీక్షలు టిడిపి, జనసేన మద్దతు పలికారు. తెలుగుదేశం పార్టీ తిరుపతి మాజీఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ, కేంద్ర మాజీ మంత్రి పనపాక లక్ష్మి సమ్మె శిబిరానికి వచ్చి సంఘీభావాన్ని తెలిపారు. జనసేన తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుభాషిని అంగన్వాడీల సమస్యలను పవన్‌కళ్యాణ్ దష్టికి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని, సమస్య పరిష్కారానికి కషి చేస్తామని తెలిపారు. ఐద్వా జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మీ మాట్లాడుతూ అంగన్వాడీ అక్కచెల్లెమ్మలకు తెలంగాణ కన్నా అదనంగా వేతాలు పెంచుతాను అన్న ముఖ్యమంత్రి హామీని నీటి మీద వార్తలుగా మిగిలిందని పరిష్కారానికి మహిళలందరూ అంగన్వాడికి మహిళా సంఘం చేస్తామని కచ్చితంగా ఈ సమస్య పరిష్కారానికి తోడు మేము ఉంటామని హామీ ఇచ్చారు. యుటిఎఫ్ జిల్లా నాయకురాలు డి.నిర్మల మాట్లాడుతూ అంగన్వాడీలు పోరాడుతున్న తీరు దర్శించదగ్గ విధంగా ఉందని అంగన్వాడీల పోరాడుతున్న విధానాన్ని చూసి ఎంతోమంది మీ పోరాటస్ఫూర్తిని తీసుకొని పోరాడే విధంగా మీరు చేస్తున్న పోరాటానికి ధన్యవాదాలు తెలిపారు. సిఐటియు నాయకులు పి.బుజ్జి, తంజావూరు మురళి, వాసు అంగన్వాడీలు నాగరాజమ్మ, జయప్రభ, అమర, హేమలత, వరలక్ష్మి పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకిచ్చిన హామీలన్నీ నెరవేరే దాకా నిరవధిక సమ్మె కొనసాగుతుందని అంగన్వాడీలు స్పష్టం చేశారు. స్థానిక శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఐఎఫ్‌టియు అనుబంధ సంఘాల అంగన్వాడీ నాయకులు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం రెండో రోజుకు చేరుకుంది. వీరికి మద్దతుగా టిడిపి, జనసేన నాయకులు సమ్మెలో పాల్గొన్నారు. మాజీ మంత్రి బొజ్జల గోపాలకష్ణారెడ్డి సతీమణి బొజ్జల బందమ్మ మాట్లాడుతూ అధికారాన్ని చేపట్టేందుకు ప్రతిపక్ష నేతగా అంగన్వాడిల్లో ఆశలు రేకెత్తించిన జగన్ తీరా గద్దెనెక్కాక మాట తప్పడం- మడమ తిప్పడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం రోడ్డెక్కిన అంగన్వాడీలను సముదాయించి హామీలను నెరవేర్చేందుకు చొరవ చూపాల్సిన జగన్ సర్కార్ సమ్మె విరమించకుంటే ఉద్యోగాలు తొలగిస్తామంటూ బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరిష్కారం కోసం సత్వరచర్యలు చేపట్టాలని కోరారు. జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్, టిడిపి మహిళా విభాగం తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షురాలు చక్రాల ఉష, ఉమేష్ రావు, సిఐటియు నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, రాపూరు సుబ్రమణ్యం, సంక్రాంతి వెంకటయ్య, రేవతి, భారతీ పాల్గొన్నారు.

గూడూరు టౌన్: గుడూరు పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు రెండో రోజు సమ్మెను కొనసాగించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అనేక సార్లు వినతిపత్రాలు అందజేసినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. యూనియన్ అధ్యక్షులు ఏ.ఇంద్రావతి, కార్యదర్శి బిఎస్. ప్రభావతి, సెక్టార్ లెటర్స్ జె.లక్ష్మీ, ఎస్‌కె ఆసియా, కుమారి, మంగమ్మ పాల్గొన్నారు.

పిచ్చాటూరు: రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు భయపడమని అంగన్వాడీలు హెచ్చరించారు. స్థానిక సిడిపిఓ కార్యాలయం ఎదుట బుధవారం రెండో రోజు సమ్మెను కొనసాగించారు. వీరికి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నాగలాపురం నాగరాజు, జె.రామచంద్రారెడ్డిలు మద్దతు తెలిపారు. యూనియన్ సిఐటియు జిల్లా కోశాధికారి రాజేశ్వరి, ప్రాజెక్టు నాయకురాలు ఇంద్రాణి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

రేణిగుంట: అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ సమ్మె ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, అంగన్వాడీజిల్లా గౌరవాధ్యక్షులు ప్రసాదరావు హెచ్చరించారు. 2వ రోజు సమ్మెను రేణిగుంట మంచినీళ్లు గుంట పాత ఎమ్మార్వో ఆఫీస్ వద్ద కొనసాగించారు. సిఐటియు మండల కార్యదర్శి కె.హరినాథ్, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు ధనమ్మ, ఐఎఫ్‌టియు కార్యాదర్శి రాధ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

నాయుడుపేట: నాయుడుపేటలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మె రెండోరోజు కొనసాగింది. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చాపల వెంకటేశ్వర్లు సమ్మె శిబిరాన్నికి చేరుకుని అంగన్వాడీలకు సంఘీభావాన్ని ప్రకటించారు. ఆయన వెంటన సిఐటియు నాయకులు శివకవి ముకుంద, అంగన్వాడీలు శ్యామలమ్మ, చంద్రకళ, సిహెచ్ మేరి, నాగరత్నమ్మ పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: సూళ్ళూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాల్లో అంగన్వాడీల సమ్మెకు సిపిఎం నాయకులు బి.పద్మనాభయ్య, తిరుపతి జిల్లా భవన నిర్మాణ కార్మిక అధ్యక్షులు సుంకర అల్లెయ్య, సిఐటియు నాయకులు మనోహరం, యుటిఎఫ్ నాయకులు రాజశేఖర్, రాము మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వారికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో అంగన్వాడీల సమ్మె రెండో రోజైన బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట కొనసాగింది. యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రమీలమ్మ, సుదర్శనలు మాట్లాడుతూ ప్రభుత్వం తమ డిమాండ్ పూర్తి స్థాయిలో పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

పుత్తూరు టౌన్: అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్రం కన్నా వెయ్యి రూపాయలు జీతం ఎక్కువ ఇస్తానని నమ్మబలికి, అధికారంలోకి వచ్చిన తరువాత వారు సమ్మె చేసే పరిస్థితికి తీసుకురావడం శోచనీయమని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాస్ విమర్శించారు. రెండో రోజు అంగన్వాడీల సమ్మె శిబిరం వద్దకు చేరుకుని వారికి మద్దతు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, పట్టణ, రూరల్ అధ్యక్షులు జి.జీవరత్నం నాయుడు, డి.రవికుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేష్, ఏఐటియుసి కార్యదర్శి డి.మహేష్, సెల్వరాజ్ ఆచారి, అంగన్వాడీలు పాల్గొన్నారు.













రెండో రోజూ తపాలా ఉద్యోగుల సమ్మె

అర్ధనగ్నంగా మోకాళ్లపై నిలబడి నిరసన



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె రెండోరోజు బుధవారం కొనసాగింది. స్థానిక తపాలా డివిజన్ కార్యాలయం వద్ద తపాలా ఉద్యోగుస్తులు అర్ధనగ్నంగా మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎం.మురళి, కె.నాగయ్య, కన్వీనర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపాలని డిమాండ్ చేశారు. అదనపు సర్వీస్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5లక్షలు పెంచాలని, గ్రాజివిజీ రూ.5లక్షలకు పెంచాలని, ఉద్యోగితోపాటు కుటుంబ సభ్యులతో సహా వైద్యసౌకర్యాలు కల్పించాలని కోరారు. తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

శ్రీసిటీ ఎండి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు హాజరైన సిఎం



వధూవరులను ఆశీర్వదిస్తున్న సిఎం జగన్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి తిరుపతి నగరంలోని తాజ్‌హోటల్ నందు జరిగిన శ్రీసిటి ఎండి రవిసన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు బుధవారం సాయంత్రం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సాయంత్రం 4.10 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి స్థానిక తాజ్ హోటల్‌లో జరిగిన శ్రీసిటి ఎండి రవి సన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు హాజరై వధువు నిరీష, వరుడు సాగర్‌లకు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించి 5.15 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని తిరుగు పయణమయ్యారు. రేణిగుంట విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి కళత్తూరు నారాయణస్వామి, రాష్ట్రవిద్యుత్, అటవీ, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, టూరిజం, సాంస్కతిక, యువజన శాఖ మంత్రి ఆర్కె రోజా, తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, డిఐజి అమ్మిరెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, స్థానిక ఎమ్మెల్యే, టిటిడి చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూధనరెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డి ముఖ్యమంత్రికి సాదర స్వాగతం, వీడ్కోలు పలికారు.



ఎయిర్‌పోర్టులో సిఎంకు ఘనంగా వీడ్కోలు పలుకుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు



అగర్వాల్స్ ఐ హాస్పిటల్స్ ప్రారంభం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: దేశంలోనే అతిపెద్ద కంటి సంరక్షణా కేంద్రాలలో ఒకటైన డాక్టర్ అగర్వాల్స్ గ్రూప్ ఆఫ్ ఐ హాస్పిటల్స్ బుధవారం శ్రీకాళహస్తిలో ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి ఐ క్లినిక్‌ను ప్రారంభించారు. నిపుణులైన వైద్యులు సంపూర్ణ కంటి ఆరోగ్య చెక్- అప్స్ ఉచితంగా అందిచడమే కాకుండా, రిఫ్రాక్షన్ డిగ్రీ, కంటి ఒత్తిడి, విజువల్ తీక్షణతలను ఖచ్చితంగా అంచనావేయుట ఆసుపత్రి ప్రత్యేకతలని వైద్యులు తెలిపారు. ట్రస్టు బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, అగర్వాల్స్ వైద్యులు పాల్గొన్నారు.

'లైఫ్ స్కిల్స్ పాత్ర' పై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్: విద్యార్థులకు నూతన విద్యావిధానంలో లైఫ్‌స్కిల్ పాత్రపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పత్రీజీ ధ్యాన కేంద్రం ప్రతినిధులు ఏ.సుజాత ఎం.హేమలతలు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి పాఠ్యాంశాలలో తనములకలై ఒత్తిడికి గురి కావద్దని అన్నారు. పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే ఒత్తిడిని జయించాలని సూచించారు. ధ్యానం ఏ విధంగా చేయాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఎం. ఉషారాణి ఆధ్వర్యంలో నూతన విద్యావిధానం 2020లో, లైఫ్ స్కిల్ ఎడ్యుకేషన్ పాత్ర అంశం పైన మూడు రోజుల కార్యక్రమం 12 నుండి 14వ తేదీ వరకు డాక్టర్ పి.భార్గవి, డాక్టర్ ఎన్‌వి.ముత్తు లక్ష్మి పర్యవేక్షణలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ బడ్జెట్ తీర్మానానికి ఆమోదం

నేడు మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ 2024- 2025 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ అంచనాలు, 2023- 2024 ఆర్థిక సంవత్సరపు సవరించిన బడ్జెట్ అంచనాలు, 2024- 2025 బడ్జెట్ తీర్మానానికి తిరుపతి నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలపడం జరిగిందని, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన, కమిషనర్ హరిత బడ్జెట్ అజెండాను ప్రవేశపెట్టగా, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, నరసింహాచారి, ఉమాఅజయ్, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు పాల్గొని బడ్జెట్ అజెండా తీర్మాన అంశాలపై చర్చించి ఆమోదించడం జరిగింది. గురువారం జరిగే సాధారణ కౌన్సిల్ సమావేశంలో స్టాండింగ్ కౌన్సిల్ ఆమోదించిన బడ్జెట్ తీర్మానాలను ప్రవేశపెట్టి, కౌన్సిల్ సభ్యుల ఆమోదంతో బడ్జెట్ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వ పురపరిపాలనాశాఖ ఆమోదం కొరకు పంపడం జరుగుతుందని తెలిపారు. గురువారం కౌన్సిల్ సమావేశం జరుగునుందని తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, ఎగ్జామినర్ రామచంద్రా రెడ్డి, సెక్రటరీ రాధిక, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్‌రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులురెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రరెడ్డి, హార్టికల్చరల్ ఆఫిసర్ హరికష్ణా రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నగర మేయర్ డాక్టర్ శిరీష

'ఆటా' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి


అన్నమయ్య కీర్తనల పోటీలు

20 లోగా ఆడియోలతో దరఖాస్తులు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆటా) ఆధ్వర్యంలో డిసెంబరు 24న మహతి ఆడిటోరియంలో అన్నమయ్య కీర్తనల గాత్రపోటీలను తిరుపతి జిల్లాస్థాయిలో నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్నట్లు ఆటా వేడుకల ఛైర్మన్ జయంత్ చల్లా, ప్రెసిడెంట్ మధు బొమ్మినేని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో నిర్వహిస్తున్నామని, జూనియర్స్ 12 నుంచి18 ఏళ్ళలోపు వారు మాత్రమే పాల్గొనాల్సి వుంటుందని, సీనియర్స్ విభాగంలో 18 నుంచి 25 సంవత్సరాల లోపువారు పాల్గొనాల్సి వుంటుందని తెలిపారు. జూనియర్స్ విభాగంలో బాలబాలికలకు కలిపి పోటీ నిర్వహిస్తుండగా, సీనియర్స్‌లో యువతులకు, యువకులకు వేర్వేరుగా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన అభ్యర్థులు ఈనెల 20వ తేదీలోగా ఏదైనా ఒక అన్నమయ్య కీర్తనల ఆడియోను 88852 73256 నెంబరుకు జతచేసి పంపించాల్సి ఉంటుందన్నారు. ప్రాథమికంగా ఎంపికైన వారు 24న మహతి ఆడిటోరియంలో న్యాయనిర్ణేతల ముందు ప్రదర్శన చేయాల్సి ఉంటుందని తెలిపారు. విజేతలకు ఆటా నుంచి నగదు బహుమతులను అందించడం జరుగుతుందని, పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆటా నుంచి పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌ను అందించడం జరుగుతుందని తెలిపారు.

మెదడు శస్త్రచికిత్సలో న్యూరో సర్జరీ పాత్ర చాలా కీలకం


స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్ వెల్లడి



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: మెదడు శస్త్ర చికిత్సలో న్యూరో సర్జరీ పాత్ర చాలా కీలకమని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి.కుమార్ తెలిపారు. స్విమ్స్ న్యూరోసర్జరీ విభాగం ఆధ్వర్యంలో చెరుకూరి నరసింహా, సుభద్రాదేవి 9వ వార్షిక చైర్‌ఒరేషన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి.కుమార్, ముఖ్యఅతిదిగా ఆస్ట్రేలియాకు చెందిన రాయల్ హెూబర్ట్ హాస్పిటల్, హెూబర్ట్, టాస్మానియా, డాక్టర్ అరవింద్ కుమార్ దూబె, శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఉషాకళావత్, న్యూరోసర్జరీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ బిసిఎం. ప్రసాద్, న్యూరో సర్జరీ విభాగాధిపతి డాక్టర్ వివి.రమేష్ చంద్ర, సంయుక్తంగా జ్యోతిని వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్విమ్స్ డైరెక్టర్ మాట్లాడుతూ, న్యూరోసర్జరీ విభాగంలో పేరు ప్రఖ్యాతులు గాంచి న్యూరోసర్జరీ విభాగానికి అందించిన సేవలను పరిగణలోనికి తీసుకుని డాక్టర్ అరవింద్ కుమార్ దూబేని ఈ కార్యక్రమానికి ఒరేటర్ ఆహ్వానించడం జరిగిందని, వైద్యవిద్యార్థులు, ఇటువంటి వైద్య విద్యా కార్యక్రమాలకు హాజరవ్వడం ద్వారా తమ వైద్య పరిజ్ఞానాన్ని మెరుగుపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ అరవింద్ కుమార్ దూబేపై అనేరిజం క్లిప్పింగ్స్ షౌల్డ్ కంటిన్యూ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వైద్యవిద్యార్థులకు వివరించారు. కార్యాక్రమంలో డాక్టర్. శివకుమార్, డాక్టర్. వెంకట్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ సరళ, న్యూరో సర్జరీ వైద్యులు, రేడియాలజీ వైద్యులు, వైద్యవిద్యార్థులు స్విమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

వేడుకగా పాచికాల్వ గంగమ్మ జాతర

పాల్గొన్న టిడిపి శ్రేణులు



ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలో పాచికాల్వ గంగమ్మ జాతర ఘనంగా జరిగింది. టీడీపీ తిరుమల అధ్యక్షులు రాజుయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గంగ జాతరకు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీ ఎంపీ పనబాక లక్ష్మీతో సహా తిరుపతి నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేతలు, కార్యకర్తలుతిరుమలకు చేరుకొని బాలాజీనగర్ కమ్యూనిటీ హాల్ నుండి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేకపూజలు చేసారు. శ్రీవారికి తోబుట్టువుగా, గ్రామదేవతగా ప్రజలు పూజలందకుంటున్న పాచికాల్వ గంగమ్మతల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, త్వరలో మంచి పరిపాలన ఏర్పాటు కావాలని ప్రార్థించారు.

వ్యాస రచన పోటీల్లో విద్యాజ్యోతి ప్రతిభ


వ్యాస రచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులు

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి: పట్టణానికి చెందిన శ్రీసత్య సాయి సేవా సమితి బుధవారం నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో శ్రీవిద్యాజ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. భావన(10వ తరగతి), యస్మిత(8వ తరగతి) మొదటి బహుమతి, లాసియా చంద్రిక (8వతరగతి), హాఫిఫ(9వ తరగతి) రెండవ బహుమతి, యాసిన్(10వ తరగతి), హాసిని (9వతరగతి) మూడవ బహుమతి సాధించారు. విజయం సాధించిన విద్యార్థులను స్థానిక పాఠశాలలో కరస్పాండెంట్ సంయుక్త, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ రెడ్డి అభినం దించారు. ఈ కార్యక్రమంలో మద్దిల దుర్గా ప్రసాద్, రవి, సబ్బీర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో చక్కటి ఆరోగ్యం

ప్రజాశక్తి-పాకాల: చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల చక్కటి ఆరోగ్యం లభిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ మొహిద్దీన్ బాష అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విభాగం ఆధ్వర్యంలో గురువారం చిరుధాన్యాలతో కూడిన ఆహారం గురించి విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. అధ్యాపకులు డాక్టర్ మోహన్ బెహర మాట్లాడుతూ చిరుధాన్యాలు మన దేశీయ ఆహారమని, రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, అరికలు, సామలు వంటి చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. చిరుధాన్యాలతో మధుమేహం, బిపి, ఊబకాయం, రక్తహీనత, థైరాయిడ్ వంటి అనారోగ్య సమస్యల నుండి కాపాడుకోవచ్చన్నారు. అధికారి డాక్టర్ ఈశ్వర బాబు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 2023ను చిరుధాన్యాల సంవత్సరం గా ప్రకటించడం భారతీయులందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాసిలమని, వినోద్, ఎన్సిసి క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


చిరుధాన్యాల ఉపయోగాలను వివరిస్తున్న అధ్యాకులు

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : వైజేపీ లయన్స్ క్లబ్ సేవ కార్యక్ర మాల్లో భాగంగా గూడూ రు పట్టణంలోని గమళ్ళ పాలెంలోని శ్రీ సాయిరాం వృద్ధాశ్రమం లో వృద్ధులకు అన్నదానం నిర్వహిం చారు. క్లబ్ సభ్యులు పసుపులేటి ప్రసాదు తండ్రి పసుపులేటి వెంకటరత్నం జ్ఞాపకార్థం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్ఎన్ స్వామి మాట్లాడుతూ ఈ నెలలో క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేశామని పేర్కొన్నారు. అనంతరం ఫాస్ట్ రీజనింగ్ చైర్మన్ ఎం ఆర్ వి రావు మాట్లాడుతూ ఈ ఆశ్రమం నడుపుతున్న కళ్యాణికి ఇక్కడి వృద్ధులందరూ ఎంతో రుణపడి ఉన్నారని తమ మిత్రుడు పసుపులేటి ప్రసాద్ ఇక్కడ అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఫాస్ట్ ప్రసిడెంట్ డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆశ్రమానికి వైజేపీ లయన్స్ క్లబ్ మరెన్నో కార్యక్రమాలు అందిస్తుందని దానికి ఎప్పుడూ తమ క్లబ్ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: వైసీపీ సీనియర్ నేత, ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్ల తాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి తండ్రి చెంగల్రాయరెడ్డి నాలుగో వర్ధంతిని బుధవారం శ్రీకాళహస్తి లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బాలాజీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా పేదలకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బియ్యపు పవిత్రారెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, గుణశేఖర్ నాయుడు, రత్నం రెడ్డి, పఠాన్ ఫరీద్, దొరబాబు, మణిశ్రీ, గెరటారెడ్డి, మల్లేపల్లె శీను, ఫాజిల్, రమేష్ నాయకులు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ ప్రాద్‌రెడ్డి

సీఎంకు ఎమ్మెల్యే స్వాగతం


సిఎంను కలిసిన ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: ఓ ప్రైవేటు కార్యక్రమానికి బుధవారం తిరుప తి కి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రేణిగుంట విమా నాశ్రయంలో సత్యవేడు శాసన సభ్యులు కోనేటి ఆదిమూలం ఘన స్వాగతం పలికారు.

బాధిత రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-నాయుడుపేట: పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని వైసిపి జిల్లా కార్యదర్శి, జెసిఎస్ కన్వీనర్ ఓట్టూరు కిషోర్ యాదవ్, నాయుడు పేట ఎంపీపీ కురగొండ్ల ధనలక్ష్మి అన్నారు. నాయుడుపేట మండలం కలిపేడు గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన రైతులకు విత్తనాలు పంపిణీలో వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం కారణంగా వరి నారు మడులు, వరి పంట దెబ్బ తిన్న రైతులు కు 80 శాతం సబ్సిడీ పై కేఎన్ఎం 1638 అనే వరి విత్తనాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణవేణి, పండ్లూరు సర్పంచ్ రాజేశ్వరమ్మ, ఏడీఏ ఉమా, వ్యవసాయాధికారి గణేష్, వీఏఏ లు, రైతులు పాల్గొన్నారు.


పంట నష్టపోయిన రైతులకు సబ్సిడీ విత్తనాలు అందిస్తున్న వైసిపి నాయకులు

వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం లోని యాతలూరు గ్రామంలో తుపాను వరద బాధితులకు బియ్యం, పప్పులు, డబ్బులు బుధవారం వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఇటీవల మిచౌంగ్ తుపాన్ కారణంగా ఇళ్లలోకి నీళ్లు వచ్చిన బాధితులు యాకులూరు ఎస్టీ కాలనీలో 25 కేజీలు బియ్యం, 2,500 రూపాయలు డబ్బులు, 30 కుటుంబాల వారికి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుబ్బరాయుడు, వీఆర్వో సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రిని కలిసిన ఇలంగోవన్ రెడ్డి

ప్రజాశక్తి - పిచ్చాటూరు: తమిళనాడులో ఆది కేశవ పెరుమాళ్ ఆలయాన్ని బుధవారం దర్శించుకున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పిచ్చాటూరు మండలం మాజీ ఏఎంసీ చైర్మన్, మండల క్లస్టర్ డి ఇలంగోవన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు.

కొల్లు రవీంద్రకు ఘన స్వాగతం

తిరుపతి(మంగళం): మాజీ మంత్రి కొల్లు రవీంద్రకు రేణిగుంట విమానాశ్రయంలో టిడిపి తిరుపతి పార్ల మెంటు శాలి వాహన సాధికార సమితి అధ్యక్షులు ఆవుంచాల తులసీదాస్ ఘనంగా స్వాగతం పలికారు. తిరుపతి పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న రవీంద్రకు టిడిపి బీసీ నాయకులు పెరుమాళ్ మధు, సదాశివం, జగన్నాథం స్వాగతం పలికారు.


మాజీ మంత్రి కొల్లు రవీంద్రను సన్మానిస్తున్న దృశ్యం

కృంగిన కల్వర్ట్.. కానరాని అధికారులు..

- స్తంభించిన రాకపోకలు
- వాహన చోదకులు, పాదచారులకు ఇక్కట్లు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: భారీ వాహనాల కారణంగా మండలంలోని ఎన్టీఆర్ నగర్ సమీపంలో శ్రీకాళహస్తి-చెన్నై రహదారి పంట పొలాల కాలువ పై నిర్మించిన కల్వర్ట్ కృంగిపోయింది. ఈ కారణంగా కొద్ది రోజులుగా భారీ వాహన రాకపోకలు ఆగిపోయాయి. ఓవైపు కల్వర్టు కృంగి ప్రమాద స్థాయిలో ఉంటే ప్రయాణికులు భయందోళనతో అటుఇటు రాకపోకలు సాగిస్తున్నారు. ఓవైపు 70 శాతం పడిపోయి ంది. ఈ పరిస్థితుల్లో కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు అటుఇటు భయాందోళన మధ్య రాకపోకలు సాగిస్తున్నాయి. కల్వర్టు దుస్థితి సమాచారం తెలిసిన అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ మార్గం ద్వారా అనేక కంపెనీలకు కార్మికులు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రస్తుతం వారు ఇబ్బందులకు గురి అవుతున్నారు. భారీ వాహనాలు, అధిక రోడ్డుతో వస్తున్న టిప్పర్లు అక్కడక్కడా ఆగిపోయాయ. మండలంలోని ఈ దారిపై భారీ సంఖ్యలో వాహనాలు భారీ బరువుతో సత్యవేడు శ్రీ సిటీ మార్గాలకు, చెన్నై మార్గంలో సైతం వెళుతుంటాయి. అధిక బరువు భరించలేని స్థితిలో కల్వర్టు కూలిపోయింది. క్వారీల భారీ వాహనాలు ఈమార్గంలో వెళుతున్నాయి. గతంలో ఎన్నిసార్లు పత్రికల్లో కథనాలు వచ్చినా స్పందన లేదు. ఇకనైనా అధిక బరువుతో వస్తున్న క్వారీ వాహనాలను ఈ మార్గంలో నిలిపి వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. లక్షలు గడించే క్వారీ యజమానులకు ఈ కల్వర్టుకు మరమ్మతులు చేయడం పెద్ద ఖర్చుతో కూడుకున్న పని కాదని పలువురు అంటున్నారు. నిరుపేదలైన రెక్కాడితే కానీ డొక్కాడని కార్మికులు, కర్షకులు ఇదే మార్గంలో వారి వారి కంపెనీలకు చేరుకోలేకపోతే ఆరోజు వారి వేతనం కట్ అవుతోంది. ఇకనైనా అధికారులు ఈ రోడ్డు మార్గాన అధిక బరువు వాహనాల రాకపోకలకు అనుమతి ఇవ్వ కూడదని మండల ప్రజలు కోరుతున్నారు.


భారీ వాహనాలతో కృంగిన కల్వర్టు

పెళ్లి సందడిలో విషాదం

- వివాహ వేడుకల్లో స్వాగత సిలిండర్ పేలి చిన్నారి మృతి
- వేడుకల ఈవెంట్ నిర్వాహకుడికి గాయాలు


గ్యాస్ సిలిండర్ పేలి మృతి చెందిన చిన్నారి చాందిని

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : తిరుపతి జిల్లా పుత్తూరు రూరల్ మండలం పరమేశ్వర మంగళ వద్దగల జివిఆర్ కనెక్షన్ హాల్‌లో బుధవారం ఎన్టీఆర్ కాలనీ చెందిన యువకుని పెళ్ళి వేడుకలు నిర్వహించారు. పెళ్లి మండపం వద్ద ఏర్పాటు చేసిన స్వాగతం తెలిపే సిలిండర్ పేలి పుత్తూరు రూరల్ మండలంలో కృష్ణసముద్రం గ్రామానికి చెందిన మునిశేఖర్ కుమార్ చాందిని (11) మృతి చెందింది. రాంబో తిరుపతి ఈవెంట్ నిర్వాహకుడికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ విషయం తెలిసి హుటాహుటిన ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని చిన్నారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పెళ్లి సందడిలో బాలిక మృతి చెందడంతో విషాదం అలుముకుంది. రిమోట్లో ఆపరేట్ చేయాల్సి ఉండగా డైరెక్ట్‌గా సిలిండర్ పెట్టడంతో ఈఘటన జరిగిందని మండపంలో ఉన్న వారు తెలిపారు.

వెంకయ్య కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వెంకయ్య కుటుంబానికి రూ.20 లక్షల నష్టరిహారం చెల్లించాలని సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. వడమాలపేట మండలంలోని టోల్ ప్లాజా పక్కన ఉన్న ప్లాట్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు రేణిగుంట మండలానికి చెందిన అనకాపల్లి గ్రామానికి చెందిన వెంకయ్య కూలి పని నిమిత్తం కరెంట్ పోల్ పనులకు వెళ్లాడు. అక్కడ పనిచేస్తున్న సందర్భంగా అతనికి కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. వడమాలపేట పోలీస్ స్టేషన్ కు అతని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా అతని మృతదేహాన్ని పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తీసుకెళ్లారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆ కుటుంబానికి ఎటువంటి న్యాయం చేయలేదు. దీంతో ఆ కుటుంబానికి రూ20 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారి పైన కఠినమైన చర్యలు తీసుకొని ఆ కుటుంబాన్ని రూ.20 లక్షలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని ప్రజాసంఘాలతో కలిపి టోల్ ప్లాజా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరసింహ రెడ్డి, సెల్వరాజు, మహిళా సంఘం నాయకురాలు జయలక్ష్మి, సిపిఐ పట్టణ కార్యదర్శి డి మహేష్, కుటుంబ బాధ్యులు పాల్గొన్నారు.

పార్లమెంటు కు రక్షణ కల్పించలేని అసమర్థ పాలన

సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ

పజాశక్తి- తిరుపతి బ్యూరో: భారతదేశానికి రక్షక దళం ఉందంటే అది పార్లమెంటు అని అలాంటి పార్లమెంటుకే రక్షణ కల్పించలేని కేంద్ర ప్రభుత్వం అసమర్థ పాలన సాగిస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పరిపాలన వ్యవస్థలో లోక్‌సభ, రాజ్యసభ అత్యుత్తమమైనవని పాలించే పాలసీ అంతా అక్కడి నుంచే వుంటుందన్నారు. అలాంటి పార్లమెంట్‌లోకి ఆగంతకులు ప్రవేశించి 'గ్యాస్ బాంబులు ప్రయోగిస్తోంటే రక్షణ శాఖ నిద్రపోతుందా?' అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లోకి ప్రవేశించాలంటే గ్యాలరీలలో ఐదారు అంచెలలో తనిఖీలు తర్వాత ప్రవేశం ఉంటుందని, పార్లమెంట్ సభ్యులకు పాస్‌లు కూడా ఉంటాయన్నారు. పార్లమెంటులో జరిగిన ఈ ఘటన పై కేంద్ర హోమ్‌శాఖ బాధ్యత వహించాలని అన్నారు. ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంటుకు రక్షణ కల్పించలేని కేంద్రప్రభుత్వం ప్రజలకు ఏమి రక్షణ కల్పిస్తుందని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనపై కేంద్రమే పూర్తి బాధ్యత వహించాలన్నారు.

సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకునికి ఉత్తమ అవార్డులు




ప్రజాశక్తి -రామచంద్రాపురం: సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ , అధ్యాకునికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభిం చాయి. మండలంలోని వెంకట్రామాపురం గ్రామంలో ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలోని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం నిరంజన్ బాబు, ఫార్మసిటిక్స్ విభాగం ఉపాధ్యాయుడు డాక్టర్ కె శరవణ కుమార్ అనంతపురం జేఎన్టీయూ ఉత్తమ ప్రిన్సిపల్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ సి.రంగ జనార్ధన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీధర్, ప్రిన్సిపల్ సత్యనారాయణ బుధవారం అందించారు. సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు, డాక్టర్ శరవణ కుమార్ ఉత్తమ అవార్డులు రావడంతో కళాశాల కరస్పాండెంట్ ఎం సుమలత, కళాశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. జేఎన్టీయూ (అనంత పురం పరిధిలోని ఫార్మా కళాశాలలో పని చేస్తున్న ప్రిన్సిపల్స్, ఉపాధ్యా యులకు ఇచ్చే ఉత్తమ అవార్డులను సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల సిబ్బందికి రావడంతో కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆనంద వ్యక్తం చేశారు.

వ్యవసాయ కళాశాలలో రసవత్తరంగా క్రీడా పోటీలు

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో అంతర్ కళాశాల విద్యార్థుల క్రీడా పోటీలు బుధవారం రసవత్తరంగా సాగాయి. శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ రెండో విడత అంతర కళాశాలల క్రీడలు ఆటలు, సాహిత్య, సాంస్కృతిక సమ్మేళనం 2023-24 లో రెండో రోజులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలైన సోలో డాన్స్, క్లాసికల్ డాన్స్ ఫోక్ డాన్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. క్రియేటివ్ ఆర్ట్స్ లో భాగంగా కొల్లెజ్, కార్టూనింగ్, తెలుగు ఇంగ్లీష్ మాధ్యమంలో వ్యాసరచన పోటీలు, క్రీడలు విభాగంలో వాలీబాల్, బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్ చెస్, క్యారమ్స్ వంటి విభాగాల్లో వివిధ కళాశాల మధ్య పోటీలు నిర్వహించారని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి. ప్రభాకర్ రెడ్డి తెలిపారు.



జగన్ హయాంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

- వైయస్సార్ విద్యార్థి సంఘం ర్యాలీ

ప్రజాశక్తి - క్యాంపస్ : సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే మన రాష్ట్రంలో సాధికారిక విద్యా సాధికారిత సాధ్యమవుతుందని వైయస్సార్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య పేర్కొన్నారు. జగనన్నతోనే విద్యాసాధికారిత కార్యక్రమంలో భాగంగా తిరుపతిలోని ఎమ్మార్ పల్లి సర్కిల్ నుంచి అన్నమయ్య సర్కిల్ వరకు వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పానుగంటి చైతన్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు కలుగుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని విద్యార్థులందరూ ఆదరించాలని కోరారు. ఈ వైయస్సార్ విద్యార్థి సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి ఓబుళ్ రెడ్డి, రీజినల్ కో ఆర్డినేటర్ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. మళ్లీ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించుకుంటేనే విద్యార్థుల భవిష్యత్తు రాబోయే తరాల కు ఉన్నత భవిష్యత్తు కలుగుతుందన్నారు. ఈ ర్యాలీ లో భాగంగా ఆర్డీవో కార్యాలయం ముందు వున్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులు పుష్పాంజలు ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మణికంఠ, అశోక్ రెడ్డి, ప్రసన్న కుమార్ రెడ్డి, వంశీ, యశ్వంత్ , అయ్యప్ప, సెంథిల్ కుమార్, వెంకటేష్, కేదార్, వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మంచి జరిగితేనే ఓటేయండి..

తుడా ఛైర్మన్ మోహిత్ రెడ్డి



ప్రజాశక్తి-యర్రావారిపాలెం: తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి 'ఆంధ్రప్రదేశ్ కు జగనన్న మళ్లీ ఎందుకు కావాలి?' అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలో పర్యటించారు. ఉదయాన్నే తలకోన సిద్దేశ్వర స్వామి దర్శనం చేసుకొని చింతగుంట, కమల్ల పంచాయ తీలలో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి?' అనే కార్యక్రమంలో మోహిత్ రెడ్డి మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ ఎరుగని విధంగాసీఎం జగన్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను 100శాతం అమలు చేశారని నవరత్నాలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అందుకే ప్రజల్లోకి గర్వంగా వెళ్తున్నామని పేర్కొన్నారు. చింతగుంటలో మా నమ్మకం నువ్వే జగనన్న అనే శీర్షికతో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును మోహిత్ రెడ్డి ఆవిష్కరించారు. వెల్నెస్ బిల్డింగులు,రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించారు. ఇప్పటివరకు చూడానుండి 40 కోట్లు నిధులు మండలానికి కేటాయించి రోడ్లు కాలువలు వీధిలైట్లు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.1000 కి పైగా క్రికెట్ కిట్లు యువతకు అందజేసి 'ఆడుదాం ఆంధ్ర' కిట్లను సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మండల ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల ద్వారా మంచి చేసి ఉంటేనే ఓటేయండి అని పేర్కొన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తలు హాజరై మోహిత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శివలక్ష్మి, ఎంపీడీవో అమరనాథ్, జడ్పిటిసి కరుణాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు చంగల్ రెడ్డి, నాగార్జున రెడ్డి, మండల అధికారులు వాలంటీర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసినా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదని, దీంతో ఉద్యోగులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎన్ఎంయుఎ కడప జోనల్ జాయింట్ సెక్రటరీ ఎస్ కే మహమ్మద్ పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గూడూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద ఎన్ఎంయుఎ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎంయుఎ కడప జోనల్ జాయింట్ సెక్రటరీ ఎస్ కే మహమ్మద్ మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో ఉద్యోగులందరూ ఎంతో ఆనందించారని, కానీ ఇప్పటివరకు సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. పాత బస్సులకు మరమ్మతులు చేసి నడుపుతున్నారన్నారు. దీంతో అటు ఉద్యోగులు గ్యారేజ్ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, దీన్ని సాకు గా చెప్పి అద్దె బస్సులను ఎక్కువగా తీసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కెఎంఅహ్మద్, ప్రవీణ్, శ్రీధర్, శ్రీనివాసులు, గౌస్, శివ, సంధాని, హేమలత పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : తుపాను ప్రభావంతో గూడూరు నియోజకవర్గ రైతులు తీవ్రంగా నష్ట పోయారని రైతులను ఆదు కుం టామని చెప్పి ఇంత వరకూ ఎలాం టి నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించ లేదని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద టిడిపి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. మొదట టిడిపి కార్యాలయం నుండి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ , నాయకులు రైతులు కలిసి ప్రదర్శనగా బయలుదేరి సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలంటూ నినాదాలు చేశారు. పంట నష్టాలపై ఆర్డిఓ కిరణ్ కుమార్‌కు అర్జీ సమర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లా డుతూ.. తుపాను ప్రభావంతో వరి, నిమ్మ, ఆక్వా రైతులు తీవ్రంగా నష్ట పోయారని వారిని పలకరించే దిక్కు కూడా లేదన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న నివాసాల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారని ప్రభుత్వం నష్టపరిహారం కొంతమందికి మాత్రమే చెల్లించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ రెడ్డి, బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్‌రాజు, రహీం, శ్రీనివాసులు వెంకటేశ్వర రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటేష్, సునీల్ పాల్గొన్నారు.



సజ్జలకు సత్కారం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ స్కూల్స్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని బుధవారం ఎమ్మెల్సీలు చంద్రశేఖర్ రెడ్డి, కల్పలత రెడ్డి, ఎం.వి.రామచంద్రా రెడ్డి, అప్సా రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఇంకనూ ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని సజ్జల అప్సా నాయకులకు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ చైర్మన్ సుందరం, అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్.మాణిక్యాల రావు, జనార్ధన్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై రాజకీయ పార్టీలు స్పష్టత ఇవ్వాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఎస్సీ వర్గీకరణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అధికార ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తమ వైఖరి తెలియజేయాలని మాదిగ పోరాట సమితి నాయకులు పెంచులయ్య అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 39 లక్షలకు పైగా ఉన్న ఎస్సీలు దశాబ్దాల కాలంగా వర్గీకరణ కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ప్రతి సారి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వాగ్దానాలు చేస్తారని, అధికారంలోకి వచ్చాక మరిచిపోవడం పరిపాటిగా మారిపోయిందన్నారు. ఈ సారి ఏ రాజకీయ పార్టీ స్పష్టమైన వైఖరి తెలియజేస్తుందో వారికే మద్దతుగా నిలబడాలని నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రాధాకృష్ణ, గోపి మాదిగ, శివయ్య, వెంకటేశులు పాల్గొన్నారు.

కార్మికుల

పిఆర్‌రోలింగ్ ఫ్యాక్టరీలో మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి -రేణిగుంట : రేణిగుంట సమీపంలోని గాజులమండ్యం ఇండస్ట్రియల్ ఎస్టేట్ లోని పి. ఆర్ రోలింగ్ ఇనుప ముడి ఖనిజం ఫ్యాక్టరీలో తిరుపతి కార్మిక రాజ్య బీమా ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు బుధవారం నిర్వహించారు. ఈఎస్ఐ కార్పొరేషన్ ఆదేశాల మేరకు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మెడికల్ క్యాంపు లో పిఆర్ రోలింగ్ కంపెనీలో పనిచేసే 170 మంది కార్మికులైన ఈ ఎస్ ఐ లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులకు ఈ సి జి, రక్త పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. ఈ మెడికల్ క్యాంపులో ఈఎస్ఐ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్స్ పద్మహస్త, అస్టిన్ రాజు, ఆయుష్ డాక్టర్ శ్రీలత, స్టాఫ్ నర్స్ గీత, దివ్య భారతి, వినోదిని, నరసింహ, ఇందిర పాల్గొన్నారు.



కొత్త ఓటరు నుంచి డిక్లరేషన్ తీసుకోవాలి: తహశీల్దారు

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిక మండలంలో కొత్తగా ఓటు నమోదు చేసుకున్న 21 సంవత్సరాల వారి నుంచి డిక్లరేషన్ తీసుకోవాలని తహశీల్దార్ భార్గవి తెలిపారు. మండల తహశీల్దారు కార్యాలయం లో బీఎల్‌వోలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో కాకుండా కొంతమంది ఆన్లైన్లో కూడా ఓటరుగా నమోదు చేసుకున్నారని తెలిపారు. ఓటరుగా నమోదు చేసు కున్న వారు అధిక సంఖ్యలో ఉం. డటంతో ఎన్నికల కమిషన్ ప్రతి ఒక్కరి నుంచి ఒకే దగ్గర వారికి ఓటు ఉందని వారి నుంచి బీఎల్‌వోలు డిక్లరేషన్లు ఖచ్చింగా తీసుకుని కార్యాలయంలో చేర్చాలన్నారు.

ఐదు కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి -వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలో ఎన్‌ఫోర్స్మెంట్ అధికారులు నిర్వహించిన తనిఖీలో ఐదు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్మెంట్ కార్యాలయ అధికారి నాగేశ్వరరావు అన్నారు. తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్మెంట్ కార్యాలయంలో నాగేశ్వరరావు బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్మెంట్ అధికారి ఏ రాజేంద్ర వెంకటగిరి రైల్వేస్టేషన్ ఆఫీసు బస్టాండ్ లో తనిఖీలు నిర్వహించగా వెంకటగిరి ఆర్టీసీ బస్టాండ్‌లో తిరుపతి బస్సులు ఆగే ప్లాట్ఫారం దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పరిశీలించగా గంజాయి బయటపడిందన్నారు. ఐదు కేజీల గంజాయి కలిగివున్న స్మగ్లరును అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన ప్రస్తుతం చెన్నైలో ఉంటున్న బిజయ్ కుమార్ నాయక్ నిందితుడు ఒడిశా నుండి తమిళనాడుకు గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. ఆయన తమిళ నాడులో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నట్లు తెలియజేశారు. నిందితుడు తెలిపిన సమాచారం మేరకు అతను స్నేహితుల ద్వారా ఈ స్మగ్లింగ్ చేయడానికి మార్గం ఎంచుకున్నారని దీని విలువ రూ.1లక్షా50వేలు విలువ చేస్తుందని సిఐ తెలిపారు. ఈ తనిఖీలలో ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ గంగాధరం తన చాక్‌చాతుర్యంతో నిందితుడిని పట్టుకున్నారన్నారు. కోర్టుకు హాజరు పరిచి రిమాండుకు తరలిస్తున్నట్లు తెలియజేశారు. నిందితుడిని హెడ్ కానిస్టేబుల్ మునిశేఖర్, కానిస్టేబుళ్లు ఎస్ కే రఫీ, బి పుట్టయ్య కృషితో పట్టుకున్నామన్నారు.

కారు, బైక్ ఢీ

స్కూటరిస్ట్ కు గాయాలు

ప్రజాశక్తి -కోట : కారు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో స్కూటరిస్టు గాయ పడిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. కోట మండలంలోని విద్యానగర్ కొత్తపాలెం రోడ్డు సమీపంలో ఇరానీ టీ షాప్ (ట్రడిషనల్ టీ షాప్)వద్ద కారు, బైక్ ఢీ కొన్నాయి. ఈ రెండు వాహనాలు ఢీ కొనడంతో స్కూటరిస్ట్ ఒక్కసారిగా బైక్ నుండి ఎగిరి కింద బోల్తా పడ్డాడు. బైక్ ను మాత్రం కారు కొద్ది దూరం లాక్కెళ్లింది. స్కూటరిస్ట్ గూడలి రాజుపాలెం గ్రామానికి చెందిన దుప్పల శీనయ్య గూడలి పంచాయతీ కి ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉన్న దుప్పల కృష్ణయ్య సోదరుడు అని తెలిసింది. కారు విద్యానగర్‌కి చెందిందని స్థానికులు తెలిపారు. ఢీ కొన్న తక్షణమే కారు డ్రైవర్ బయటకు దిగి కారు లాక్ వేసుకుని అక్కడ నుండి వెళ్లిపోయాడని స్థానికులు గాయపడిన దుప్పల శీనయ్య ను కోట ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లారు.

ఎంపీడీవో

సాయి లహరి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సాయి సాయి లహరి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీవో నరసంహారావు, నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెంకు బదిలీ కావడంతో ఇటీవల గ్రూపు 1లో సెలక్షైయిన సాయి లహరి ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏవో త్రివిక్రమావు సిబ్బంది ఎంపీడీవోను దుశ్శాలువతో సన్మానించారు.